క్లుప్తంగా

ముమ్మరంగా పారిశుధ్య పనులు

పొన్నలూరు: పొన్నలూరులో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కాలువల్లో మురుగు, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తుండటంతో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఇండ్లా హరినారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు.

జీవన ఎరువులు వాడండి

వెలిగండ్ల: జీవన ఎరువులను వాడడంతో సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని డీఆర్‌సీ ఏడీ వీవీ శేషమ్మ వ్యవసాయాధికారి ఎన్ రంగకృష్ణ అన్నారు. మండలంలోని గన్నవరం, రామగోపాలపురం గ్రామాల్లో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు మంగళవారం పర్యటించారు. ఆత్మ ఫార్మర్ ఓరియంటేషన్ పథకం కింద గన్నవరం రైతులకు జీవన ఎరువులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. జీవన ఎరువులను వాడి, రసాయన ఎరువుల మోతాదును తగ్గించాలని సూచించారు.

ఘనంగా గంగమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట

హనుమంతునిపాడు: హనుమంతునిపాడులో గంగమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ, హోమం, కలశ పూజలు చేశారు. నూతన గంగమ్మ శిల ప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యేక పూజులు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఉపాధి పనుల పరిశీలన

పీసీపల్లి: మండలంలోని జరుగుతున్న ఉపాధి పనులను, వాటర్‌షెడ్ పనులను కేంద్ర బృందం పరిశీలించింది. మండల పరిధిలోని మురుగమ్మిలో జరుగుతున్న ఉపాధి పనులను కేంద్రం బృందం పరిశీలించారు. ఎంత సమయం వరకు ఉపాధి పనులు జరుగుతున్నాయి. వాటర్ షెడ్ పనులు ఏ స్థితిలో ఉన్నాయి అని అధికారులు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పీడీ శీనారెడ్డి, ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి, ఏపీఓ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

మదర్‌థెరిస్సా సేవలు మరువలేనివి

కనిగిరి రూరల్: సేవా మూర్తి మదర్‌థెరిస్సా అని పలువురు వక్తలు అన్నారు. మదర్ థెరిస్సా వర్ధంతిని థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. గార్లపేట రోడ్డులోని ఏబీ స్పెషాలిటీ ల్యాబ్ ఆవరణలో థెరిస్సా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, పేదలకు, అనాథలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ సేవా తత్పరతకు నిదర్శనం, ఆదర్శమూర్తి మదర్‌థెరిస్సా అని కీర్తించారు. మదర్‌థెరిస్సా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ నాయబ్‌రసూల్, పసుపులేటి అరుణోధర్, కోఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం లింకన్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకులు ఎస్‌కే నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

పొన్నలూరు: రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు మంజూరు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నెం చిన వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని ఉప్పలదిన్నె సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన 10 పింఛన్లను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం పద్మ, ఉప సర్పంచ్ కట్టా కరుణాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ సరస్వతి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు మన్నెం రవణయ్య, కౌలు వాసు, బాచిన శివ, మన్నెం పెదవెంకటేశ్వర్లు, కొండ్రగుంట నరసింహ, పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్య సాధన దిశగా విద్యనభ్యసించాలి

పామూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన దిశగా విద్యనభ్యసించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమలకేంద్రం జనరల్ మేనేజర్ యు.శ్రీనివాసులు అన్నారు. స్థానిక పువ్వాడి ఫంక్షన్ హాలులో మంగళవారం అక్షరజూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్‌డేవేడుకలు కళాశాల సీపీ కదిరి బాబూ రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని, విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలతోపాటు సేవాతత్పరత కలిగి ఉండాలన్నారు. ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, కదిరి సత్యప్రసాద్, జాజం శ్రీనివాసులు, పట్నం రామబ్రహ్మం, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ సారథులు కీలకం

కనిగిరి రూరల్: సంక్షేమ ఫలాలు అందించడంలో, ప్రచారంలో గృహ సారథుల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయంలోని 13వ వార్డులోని గృహ సారథులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించిన జీవిత బీమా పథకం నమోదును మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంట్లో ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత గృహ సారథులదేనన్నారు. దంతులూరి ప్రకాశం, కౌన్సిలర్లు సయ్యద్‌రిజ్వాన ఖాలక్, కరీమున్ ఖాశింసా, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్, ఎంపీపీ తదితరులు



ఆనికాలపల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



పామూరులో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

కనిగిరి రూరల్: ఉపాధ్యాయులు భావి సమాజ నిర్దేశకులని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ ఒక తత్వవేత్తగా, పండితుడిగా ఎనలేని సేవలు అందించారన్నారు. అక్షరాస్యతను పెంచేందుకు రాధకృష్ణన్ చేసిన కృషిని కొనియాడారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహోన్నతుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కీర్తించారు. విద్య విలువలు తెలపడంలో నిరంతరం శ్రమించి పనిచేశారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ పోతు వెంకట రమణారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు రాధాకృష్ణన్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీఎస్‌పురం (పామూరు): డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి వృత్తికి పేరు ప్రతిష్టలు తేవాలని కోవిలంపాడు ఎంపీయూపీ హెచ్ఎం బి.శివప్రసాద్, ఉప్పలపాడు హెచ్ఎం షేక్.నాయబ్‌రసూల్, ఆనికాలపల్లి ఎంపీపీఎస్ హెచ్ఎం జె.భారతి అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎస్‌వీఎస్ అలేఖ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణన్ గొప్పతనాన్ని, జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్ .రమణయ్యలు, హెచ్ఎంలు జీవీ సురేష్‌బాబు, శ్రీనివాసులు, పద్మావతి, నారాయణరెడ్డి, బొబ్బరాజు సుబ్బారావు, వెంకటయ్య, వెంకట్రావు, బ్రహ్మయ్య, రమణారెడ్డి, నాగయ్య, రామయ్య, రహెజా, నాలి వెంకటేశ్వర్లు, డి.బాస్కర్‌రెడ్డి, జిలానీ, తదితరులున్నారు.

వెలిగండ్ల: తల్లి జన్మనిస్తే, గురువు మనకు మంచి భవిష్యత్‌ను ఇస్తారని, అటువంటి గురువును పూజించడం మన కర్తవ్యమని సర్పంచ్ టి.సురేష్ బాబు, ఎంఈఓ దాసుప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో వెలిగండ్ల ప్రాథమిక పాఠశాల(సీపీ)లో హెచ్ఎం చల్లా సత్యనారాయణ, జెడ్పీహైస్కూల్ హెచ్ఎం రాఘవాచారి, హైస్కూల్ ఉపాధ్యాయుడు వెంకటరామయ్య, గోకులం, వెలిగండ్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పీవీఎస్ ర వికుమార్, టి దయాకర్‌బాబు ను సర్పంచ్ టి సురేష్‌బాబు, ఎంఈఓ దాసుప్రసాద్ సన్మానించారు. గోకులం ప్రాథమిక పాఠశాలలో మానవతా సేవా సంస్థ వారు హెచ్ఎం పి.ఎలిశమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు పీవీఎస్ ర వికుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ దాసుప్రసాద్, ఉపాధ్యాయులు చేతల వెంకటరామయ్య, మాచర్ల హరిబాబు, చల్లా సత్యనారాయణ, మడతల ప్రమీల, టి. దయాకర్, డేటా ఆపరేటర్ బి. గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పామూరు: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని నేటి ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని కేజీబీవీ ఎస్ఓ కటకం సజన అన్నారు. గురుపూజోత్సవ స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం, మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యాలయం ఏఓ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే గఫార్, ప్రగతి విద్యాసంస్థల అధినేత కే ప్రభాకర్, ఉపాధ్యాయుడు బచ్చలి భాస్కర్, వ్యాపార వేత్త లక్ష్మణ్ లు 1980లో కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంత హెచ్ఎం జగన్నాథం మాస్టర్‌ను మంగళవారం కలిసి, గురుపూజోత్సవం సందర్భంగా ఘనంగా సన్మాంచారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డిని సన్మానించారు.

పాతపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి, ప్రస్తుతం పీసీపల్లి ఎంఈఓ 2గా విధులు నిర్వహిస్తు జిల్లా ఉత్తమ హెచ్ఎంగా ఎంపికైన రాచగుండ్ల శ్రీనివాసరావును ఒంగోలులో మంత్రి, జెడ్పీ చైర్మన్, కలెక్టర్, ఆర్‌జేడీ, డీఈఓల వీఎస్ సుబ్బారావు చేతుల మీదుగా సన్మానించారు. వాగుపల్లి ఎంపీయూపీ పాఠశాలలో పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునీగా ఎంపికైన గజ్జ కేశవకుమారి మంత్రి, కలెక్టర్, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఆర్‌జేడీ, డీఈఓల చేతుల మీదుగా ప్రశంసా అవార్డు ప్రతాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎంఈఓల సంఘ ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, రాజాల కొండారెడ్డి, యు నారాయణరెడ్డి, విశాత హెచ్ఎం ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తూ ఉత్తమ టీచర్లు, అధ్యాపకులుగాఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు.



సీతారాంపురంలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ



వెలిగండ్లలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్, ఎంఈఓ



గురువులను సన్మానిస్తున్న మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్, చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి



జిల్లా ఉత్తమ హెచ్ఎం, టీచర్లకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఆర్‌జేడీ వీఎస్ సుబ్బారావు

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయుడు



విప్పగుంట హైస్కూల్లో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



టంగుటూరులో గురుపూజోత్సవంలో ఉపాధ్యాయులు



మద్దిపూడిలో విశ్రాంత టీచర్ బీఎల్ఎన్ శాస్త్రిని సన్మానిస్తున్న ఎంపీపీ, పూర్వ విద్యార్థులు

పొన్నలూరు: నేటి తరం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శప్రాయుడని పలు పాఠశాలల హెచ్ఎంలు కొనియాడారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విప్పగుంట జెడ్పీ పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం సజ్జల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరు: టంగుటూరు, జమ్ములపాలెం, కొణిజేడు పాఠశాలల్లో, టంగుటూరు గ్రంథాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టంగుటూరులో విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర పోషించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, టంగుటూరులో హెచ్ఎం తులసి ప్రభ, స్టాఫ్ సెక్రటరీ యాకోబు, పీఎస్ అరుణ, గ్రంథాలయంలో వర్ధనరాజు, కొణిజేడులో హెచ్ఎం శ్రీచక్రవర్తి, విద్యా కమిటీ చైర్మన్ నాగండ్ల శివుడు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపూడి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బీఎల్ఎన్‌శాస్త్రిని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఓ ఖాశింపీరా, హెచ్ఎం రెబ్బా వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు ఇనుకొల్లు మాదిరెడ్డి, వి.సుధాకరరెడ్డి, ఈ.రవిప్రసాదు, మాచేపల్లి హనుమంతరావు, ఐ.రామకృష్ణారెడ్డి, రాఫా, శివరామయ్య, మాధవ పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం డి.భారతి ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం డి.భారతి, ఉపాధ్యాయులు కె.ఆనందరావు, వి.దేవకృప, జి.సుబ్బారావును విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

సింగరాయకొండ: మండలంలోని కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల వెంకటసుబ్బారెడ్డిని సన్మానించారు. సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చామల వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 10వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



కొండపి : వెన్నూరు హైస్కూల్లో ఉపాధ్యాయులకు సత్కారం



కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలో సర్వేపల్లి చిత్రపటానికి టీచర్ల నివాళి

కాకర్ల ఉప సర్పంచ్ వైఎస్సార్ సీపీ కైవసం



ఉపసర్పంచ్ రమణయ్యను అభినందిస్తున్న వరికూటి అశోక్‌బాబు

మద్దిపాడు: మండలంలోని కాకర్ల పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలో శివరాయునిపేట గ్రామానికి చెందిన 4వ వార్డు సభ్యుడు ముక్కంటి రమణయ్య మంగళవారం వైఎస్సార్‌సీపీ మద్దతుతో ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 12 మంది వార్డు సభ్యులకుగాను ఏడుగురు వైఎస్సార్ సీపీ మద్దతుదారులు రమణయ్యకు మద్దతు తెలిపారు. ఈ మేరకు ఎన్నికల అధికారి కోటా సుబ్బారావు చేతుల మీదుగా రమణయ్యకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. రమణయ్యను మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. అనంతరం టంగుటూరులో వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబును రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప సర్పంచ్‌గా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మొల్లల శివరామిరెడ్డి, గ్రామ సర్పంచ్ మేకం శివన్నారాయణ, సచివాలయ కన్వీనర్ మొల్లల వెంగారెడ్డి, నలగట్ల కాశయ్య, మొల్లల సుబ్బారెడ్డి, రాజు, బాలబ్రహ్మయ్య, దుద్దు యలమంద, సైకిలాబ్, ఎస్‌కే సిలార్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ పెన్షన్ కానుక అందచేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయంలోని 13,19 వార్డుల్లో నూతనంగా మంజూరైన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ కానుక నగదును మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఎడ్యుకేషన్ సెక్రటరీ శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్‌మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు చెప్పారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజల్లుతున్నాయన్నారు. గతంలో పెన్షన్ పొందాలంటే, అధికారుల, నాయకుల, కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ నేరుగా సంక్షేమ లబ్ధిని అందచేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ టీడీపీ పాలనలో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు అందేవని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మత, వర్గ, పార్టీల కతీతంగా అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వ పథకాలు అందచేస్తున్నట్లు చెప్పారు. కరోనా కష్ట కాలంలో కూడా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందచేసి ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్ దే నన్నారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వాన ఖాలక్, కరీమున్ ఖాశింసా, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వార్డు కన్వీనర్లు పాల్గొన్నారు.



పెన్షన్ నగదును ఇస్తున్న చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, కమిషనర్, కౌన్సిలర్లు

సక్రమంగా విధులు నిర్వర్తించకుంటే చర్యలు

● డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సుజనా

హనుమంతునిపాడు: సక్రమంగా విధులు నిర్వర్తించకుంటే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ సుజనా అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా విధి నిర్వహణ రికార్డులు, ఓపీ సెంటర్, కాన్పులు నిర్వహించిన రికార్డులు, క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆయన ఎంత మంది కుష్టు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించారో రికార్డులు చూయించాలన్నారు. కాన్పు వివరాలు కోరగా..సూపర్‌వైజర్లు చెప్పలేకపోవంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో కాన్పులు చేసిన తేదీలు కూడా చెప్పలేని పరిస్థితిలో ఉన్నారా అంటూ మండిపడ్డారు. కుటుంబ సంక్షేమ ఆపరేషన్లు ఎందుకు చేయడం లేదని వైద్యులను అడిగారు. 24 గంటలు ఆస్పత్రి పనిచేయాలని, ఆస్పత్రిలో అన్ని పరీక్షలు చేయాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో ఎంఎల్‌హెచ్‌పీలు సక్రమంగా పనులు చేయాలన్నారు. గ్రామాలో టైఫాయిడ్, మలేరియా, డెంగీ విష జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యశాఖ సూపర్‌వైజర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ వెద్య సేవలు అందించాలన్నారు. ఆపరేషన్ థియేటర్, ఓపీ సెంటర్, మందులు, బెడ్స్ పరిశీలించారు. టైఫాయిడ్, మలేరియా, డెంగీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిచ్చారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజనా, డివిజన్ క్షయ వ్యాధి సెంటర్ సూపర్‌వైజర్ బాబురావు, డాక్టర్ సందీప్, కో ఆర్డినేటర్ సూరిబాబు, మలేరియా నివారణ సూపర్‌వైజర్ సీహెచ్‌వీ రామాంజనేయులు, సీహెచ్ఓ కేవీ చెన్నయ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి సురేష్‌కుమార్







అవార్డులు అందుకుంటున్న నాగభూషణాచారి, పున్నమ్మ, చాంద్‌బాషా



గంధం ప్రసాద్‌ను సన్మానిస్తున్న మంత్రి సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్, ఆర్జేడీ



అవార్డు అందుకుంటున్న వెంకట్రావు

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఇన్‌చార్జి డీఈఓ సుబ్బారావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.